పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# 11 వ వార్డు సచివాలయం18 పరిధి లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

**8 అడుగుల ఇరుకు సందులలో భారీ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అనుమతులు**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 30:** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 11వ వార్డు 18వ సచివాలయం పరిధి బాలాజీ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన నిర్మాణదారులు.8 అడుగుల రోడు లో నిర్మాణాలకు అనుమతిస్తున్న అధికారుల తీరును ప్రజలు తప్పు పడుతున్నారు. అసలే ఇరుకు రోడ్లు జరగరాని సంఘటనలు జరిగినా బాధ్యులు ఎవరు అని ఆరోపిస్తున్నారు.
సచివాలయ సిబ్బంది బదిలీలలో బిజీగా ఉండడంతో జోరందుకున్న నిర్మాణ పనులు అధికారులు వెంటనే నిర్మాణదారులపై చర్య చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# లంకెలపాలెం అక్రమ కట్టడానికి మేయర్ పి ఏ అండ









Details of the unauthorized construction :
Laid AC SHEAD with measured 89'x15' plinth area with an extent of 125 sq.mts site area.

| | As Per Rule | As Per Ground |
|---|---|---|
| Setback Front (in meters) | 1.50 | 1.50 |
| Setback Rear (in meters) | 1.00 | 1.00 |
| Setback Side1 (in meters) | 1.00 | 1.00 |
| Setback Side2 (in meters) | 1.00 | 1.00 |
| No.of Floors | 3 | 1 |
| Land Usage | Residential | Residential |
| Parking (in sqm) | 0 | 0 |
| Road Widening (in sqm) | 0 | 0 |

**లంకెలపాలెం ( పెన్ పవర్) జూలై 30 :**లంకెలపాలెం గెడ్డ వాగులో అక్రమ కట్టడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేశారు. అక్రమ కట్టడం నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ అక్రమ కట్టడం వెనుక మహానగరపాలక సంస్థ మేయర్ పి ఎ ఉండడంతోనే పనులు సరవేగంగా సాగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గెడ్డవాగు లలో ఎంత పెద్ద వారైనా ఆక్రమణ తొలగించే అధికారం అధికారులకు ఉంది తమకు ఉన్న అధికారాలను పక్కనపెట్టిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది రాజకీయ కారణాలు చూపి అక్రమ కట్టడాన్ని నిర్మాణం చేస్తూ ఉంటే చూస్తూ ఉండడం ఎంతవరకు భావ్యం.గెడ్డ వాగులలో అయిన ఎవరైనా సరే అక్రమ నిర్మాణాలు చేయడానికి ఎటువంటి అనుమతులు లేవు. అక్రమ కట్టడాలకు నోటీస్ ఇచ్చారు . అక్కడ పనులు జరుగుతున్నాయని సచివాలయం ప్లానింగ్ సిబ్బందిని అడిగితే అది మేయర్ గారు తాలూకా కాబట్టి తామేమి చేయలేము అని అంటూ అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయలేమని అంటూ చేతులెత్తేశారు. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఉత్తర్వుల్ని కాదని గెడ్డ వాగుల ఆక్రమణకు భరితెగించి దానికి మేయర్ పేరు వాడడం ఎంతవరకు నిజమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గెడ్డ వాగులను పూడ్చివేస్తే భవిష్యత్తులో వర్షపు నీరు ఎటువైపు వెళుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను విరుద్ధంగా జరుగుతున్న అక్రమ కట్టడం తెలిసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది పనులు చేయించడం ఎంతవరకు భావ్యమని దీనిపై కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమని స్థానికులు అంటున్నారు. రాజకీయ కారణాలు చూపి అక్రమ కట్టడాలను సక్రమం చేస్తామంటే ఊరుకోబోమని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. సచివాలయ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అక్రమ కట్టడాలు విషయంలో కఠినంగా ఉంటూ తమ ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు





- పారిశుద్ధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- 32వ వార్డు పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖప్టణం, జూలై 30 :**పారిశుధ్య నిర్వహణకు, ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ దిశగా సేవలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం కార్పొరేటర్ కందుల నాగరాజుతో కలిసి 32వ వార్డులో పర్యటించిన ఆయన అక్కడి పరిస్థితు లను గమనించారు. పారిశుద్ధ్య నిర్వహణ తీరును, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. జీవీఎంసీ, వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా వైద్యపరమైన పరీక్షలు చేయాలని, సంబంధిత మందులను పంపిణీ చేయాలని చెప్పారు. వీధులను, కాలువను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న సమస్యలను, ఇతర అంశాలను స్థానిక కార్పొరేటర్ నాగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జీవీఎంసీ, వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఆగస్టు 18 న బహిరంగ వేలం

**సమాచార శాఖ ఓపెన్ టాప్ వాహనం**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 30 :**సమాచార పౌర సంబంధాల శాఖ విశాఖపట్నం కార్యాలయంలోని ఓపెన్ టాప్ వాహనానికి ఆగస్టు 18వ తేదీ ఉదయం 11.00 గంటలకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ఓ ప్రకటనలో తెలిపారు. కాలపరిమితి ముగిసి, నిరుపయో గంగా ఉన్న స్వరాజ్ మజ్డా ఓపెన్ టాప్ ఏపీ 31 టీయు 1495 (2008 మోడల్) వాహనాన్ని యధావిధిగా బహిరంగ వేలం వేసేందుకు నిర్ణయించామని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000 ధరావతు సొమ్ము చెల్లించాలని, వేలం దక్కించుకున్న వారు జీఎస్టీతో పాటు మొత్తం నగదు వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. కార్యాలయ పని వేళల్లో వాహనాన్ని పరిశీలించుకోవచ్చున్నారు. వేలం వేయుటకు, రద్దు పరుచుటకు కార్యాల య అధికారికి అధికారం ఉందని, వివరాలకు ఫోన్ 9642714155 నంబరును సంప్రదించ వచ్చని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ సూచించారు.

# జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థ



- నిర్ణీత సమయంలో వాహనాలు విధుల్లో ఉండాలని,
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 30 :** జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ఠ పరిచాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లలో జీవీఎంసీ మెకానికల్ పర్యవేక్షక ఇంజనీరు జి గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీరు ఎ. రత్నాకర్ రెడ్డి, మెకానికల్ అడ్వైజర్ ఎం. కె . సాయిబాబు, ఫాస్ట్ ఫార్వర్డ్ టెక్నికల్ టీం వి. సుధీర్, ఎంట్రో ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం. సురేంద్రలతో కలిసి సమీక్ష నిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లా డుతూ జీవీఎంసీ సొంత వాహనాలు, అద్దె వాహనాలు వివరాలను ఇంజనీరింగ్ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత సమయంలో వాహనాలు విధుల్లో ఉండాలని, విధుల్లో ఉన్న వాహనాలు నిలిపివేయడం గాని, దారి మళ్లించడం గాని చేయరాదన్నారు. అధికా రులకు కేటాయించిన వాహనాల వివరాలు డిజిటల్ విధంగా చూపించాలని, ఎలాంటి హెూ దా కలిగిన అధికారులు వాహనాలను వినియో గిస్తున్నారో ట్రాక్ చేయాలని ఆదేశించారు.
జీవీఎంసీ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను పటిష్ఠ పరచడం వలన వాహనాల పనితీరును గమనించవచ్చున్నారు. వాహన డ్రైవర్ల లాగ్ బుక్కు, మెయింటెనెన్స్ , మరమ్మత్తులు, మైలేజీ లను ఎప్పటికప్పుడు డిజిటల్ రూపంలో పొందుపరచాలని ఆదేశించారు.జిపిఎస్ సిస్టం తో ఎప్పటికప్పుడు పరిశీలించాలని తద్వారా ఇంధనం వినియోగం,ప్రయాణ మార్గాలను విశ్లేషించి నిబంధన ప్రకారం నిర్దేశించిన ఆయా మార్గంలో వెళ్తున్నారా లేదా అని పర్యవేక్షించాల న్నారు. పారిశుధ్యం నిర్వహించే వాహనాలకు ప్రత్యేకించి రూట్ మ్యాప్ ను రూపొందించి, వాహనాలు తిరిగే మార్గాలను సక్రమంగా వెళ్తు న్నాయా లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారా అని పరిశీలించాలన్నారు.
వాహనాలు మరమ్మత్తులు వెంట వెంటనే చేపట్టి వాటిని వినియోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. హెచ్ పి సి ఎల్ నుండి ఇంధనం వినియోగాన్ని డిజిటలైజ్ చేసి దానిపై పర్యవే క్షణ చేయాలన్నారు. వాహనాల జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంలో సాంకేతిక లోపాలను పరిష్క రించడానికి ఎగ్జిక్యూటివ్ అథారిటీతో ఎప్పటి కప్పుడు చర్చల ఆధారంగా వాహనాల జిపిఎస్ లోపాలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావును కమిషనర్ ఆదేశించారు.

# పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయం

**సుమారు 30 లక్షల రూపాయల దివిస్ వారి సామాజిక బాధ్యత నిధులు**






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 30 :**పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయన్ని ప్రారంభించిన శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వి ఎం ఆర్ డి ఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మరియు మెట్రోపాలిటన్ కమిషనర్ కి.ఎస్.విశ్వనాథన్
వి ఎం ఆర్ డి ఏ కు చెందిన ప్రముఖ పర్యాటక స్థలాలను సందర్శించే పర్యాటకులకు శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయన్ని అందిం చేందుకు ప్రసిద్ధ ఫార్మాస్యూటికల్ కంపెనీ దివిస్ వారి సామాజిక బాధ్యత నిధులు సుమారు 30 లక్షల రూపాయల ఖర్చుతో గురు సుర సబ్మెరైన్ మ్యూజియం మరియు టి.యు-142 యుద్ధ విమాన మ్యూజియం ల వద్ద శుద్ధి చేయబడిన తాగు నీరు సదుపాయాల యంత్రాలను విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు,వి ఎం ఆర్ డి ఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ విశాఖకు వచ్చే సందర్శకులు ప్రముఖంగా సందర్శించే పర్యాటక స్థలాల్లో వి ఎం ఆర్ డి ఏద్వారా మౌలిక సదుపాయాలు కల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్లు రామరాజు దుర్గా ప్రసాద్ దివిస్ ప్రతినిధులు కోటేశ్వర రావు, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మా బోర్లు రిపేరు చెయ్యండి

**ఆర్ బ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం**



**చింతపల్లి పెన్ పవర్ జూలై 30:**-చింతపల్లి మండలంఅన్నవరం పంచాయతీ సోమవారం గ్రామంలో సుమారు 80 కుటుంబాలు ఒకే ఒక్క బోరిని బోరు పై ఆధారపడి జీవిస్తున్నారు గత ప్రభుత్వ సమయంలో గ్రామంలో సుమారు 40 లక్షలతో రెండు వాటర్ ట్యాంకులు నిర్మించడం అయినది అలాగే గ్రామంలో మూడు చేతి పంపులు ఉన్నాయి కానీ రెండు చేతు పంపులు రెండు వాటర్ ట్యాంకులు రిపేర్ లో ఉన్నాయి ఈ విషయానికై చింతపల్లి ఆర్ బ్ల్యూఎస్ అధికారులకు గత ఆరు నెలల క్రితం చెప్పడమైనది వారు వచ్చి చూసినారు, ఈరోజు వరకు అంతి గతి లేదు నేటి వరకు జాడలేదు అలాగని పంచాయతీ పాలకవర్గం కూడా పట్టించుకోవడం లేదు అందుకు రిపేర్ అయినటువంటి మంచినీటి పథకాలు బాగు చేసి మా సోమవారం గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా కోరుచున్నారు

# కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ల జిల్లా స్థాయి కమిటీ సమావేశం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం. జూలై 30 :**మెరైన్ పోలీసులు తీరప్రాంతం లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అన్నారు.కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ ల జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లో జరిగింది.
ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చి సముద్రం లో దిగి వారు లోపలికి వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలన్నా రు. తుఫానులు,అల్పపీడనం సమయాలలో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు.వేటకు సముద్రం లోకి వెళ్ళేటపుడు ఎక్కడ ఉన్నారో గుర్తించడానికి ట్రాన్స్పాండర్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించిలన్నారు. రుషికొండ మెరైన్ పోలీస్ స్టేషన్ కు అప్రోచ్ రోడ్ నిర్మించాలని, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని, మెరైన్ వాహనాలు సమకూర్చాలని, కానిస్టేబుల్స్ ను,హెూమ్ గార్డ్ ల నియామకానికి చర్యలు తీసు కోవాలని సమావేశంలో మెరైన్ పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. జీవీఎంసీ ద్వారా రోడ్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేస్తామ న్నారు. సిబ్బంది నియామకానికి సి పి కి లేఖ వ్రాస్తామని, 2 వాహనాలు ఇస్తామని , మెరైన్ పోలీస్ అధికారులకు కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో మెరైన్ పోలీస్ , కస్టమ్స్, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.,

# మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ






- మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య
- విశాఖ జిల్లా లీగల్ సర్వీస్ ప్యానెల్ అడ్వకేట్ పి లక్ష్మీ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 30**:ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జీవీఎంసీ 30వ వార్డులో "సకల్య" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ "మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం ఈ దోపిడీని అంతం చేయండి" అనే నినాదంతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. విశాఖ ఫుట్ పాత్ వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్రబిల్లి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కోర్టు లీగల్ బి మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 30నజరుపుకుంటామని మానవ అక్రమ రవాణా గురించి అవగాహన పెంచడం,ఈ నేరాలను నిరోధించడానికి, ఎదుర్కోవడానికి చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా లీగల్ సర్వీసెస్,బాధితులకు అండగా స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పనిచేస్తుందని తెలిపారు.మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య అన్నారు. మానవ అక్రమ రవాణానుఎదుర్కోవడానికి ప్రభుత్వం రూపొందించిన అనేక చట్టాలు అమలులో ఉన్నాయన్నారు.అనైతిక అక్రమ రవాణా (నివారణ) చట్టం, 1956 ప్రభుత్వం రూపొందించిందన్నారు. వాణిజ్య లైంగిక దోపిడీ కోసం మానవ అక్రమ రవాణాను నిరోధించడం ఈ చట్టం లక్ష్యమన్నారు.భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 370, 370%ూ% మానవ అక్రమ రవాణా నిర్మూలనకు పెట్టినట్లు తెలిపారు. ఈ సెక్షన్ల ప్రకారం అక్రమ రవాణాదారులకు శిక్షలు పడతాయన్నారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోస్కో చట్టం- 2012 ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

ఈ చట్టం పిల్లల అక్రమ రవాణా, లైంగిక దోపిడీని పరిష్కరిస్తుందన్నారు.

జువెనైల్ జస్టిస్ పిల్లల సంరక్షణ,రక్షణ చట్టం- 2015 ప్రకారం అక్రమ రవాణా ద్వారా ప్రభావితమైన పిల్లలతో సహా పిల్లల సంరక్షణ, రక్షణ ఇస్తుందన్నారు.

బాండెడ్ లేబర్ సిస్టమ్ (రద్దు) చట్టం- 1976 చట్టం దోపిడీకి ఒక రకమైన బాండెడ్ లేబర్ను నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం అక్రమ రవాణా బాధితులను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి, తిరిగి వారిని ఏకం చేయడానికి "ఉజ్వల పథకం"వంటి కార్యక్రమాలను కూడా ప్రారంభించిందన్నారు. దేశంలో మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి న్యాయశాఖలతో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి పనిచేస్తున్నాయని వివరించారు.నాయకులు ఎర్రబిల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా దారులు ముఖ్యంగా అమాయకులైన మహిళలను, బాలలన్ను,యువతి యువకులను ఉద్యోగాల పేరుతో దేశ, విదేశాలలో అమ్మి వేయడం, వెట్టిచాకిరికి ఉపయోగించడం,

వ్యభిచార గృహాలకు తరలించడం, మానవ అవయాలను అక్రమ మార్పిడి చేయడం, బాలలను బిక్షాటన ఉపయోగిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళలు, యువతీ, యువకులు,బాలలు మానవ అక్రమ రవాణాకు గురి అవుతున్నారని దీనిపై దర్యాప్తు చేయాలని, బాధితులను ఆదుకోవాలని మానవ హక్కుల రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే పలుమార్లు

అసెంబ్లీలో ప్రస్తావన తీసుకొచ్చారని గుర్తు చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. కూటమి నేత మాజీ కార్పొరేటర్ పోలీపిల్లి జ్యోతి

వరకు ప్రజలందరూ ప్రభుత్వానికి సహకారం అందిస్తూ మానవ అక్రమ రవాణా నిరోధానికి కృషి చేయాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో........ పాల్గొన్నారు.

## జులై 30 మానవ అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం !

- వెజ్ %ు% హెచ్ ఆర్ సి, స్వచంద సంస్థ.






**పెన్ పవర్ హుకుంపేట జూలై 30.**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం జులై 30 మండల కేంద్రంలో వెజ్ మరియు హెచ్ ఆర్ సి స్వచంద సంస్థ వారి ఆధ్వర్యంలో జూలై 30 ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ బాలికలు మరియు బాలుర ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి టి. క్రిష్ణరావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను అడ్డుకొనే లక్ష్యంతో ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దినోత్సవం జరుపుకోవడం అనవాయితీ అన్నారు.

ఆర్థిక ప్రయోజనాలకోసం మనసులను అంగడి సరుకుగా క్రయవిక్రయాలు జరపడాన్నీ మానవ అక్రమ రవాణా అని అంటారన్నారు.ఇది హేయమైన చర్య అని అన్నారు.

ఇది అత్యంత దుర్మార్గమైన మానవ హక్కుల ఉల్లంఘనా ప్రక్రియ అని ఆయన అన్నారు. మానవ అక్రమ రమానా ప్రధానంగా లైంగిక.మరియు దోపిడి,వెట్టిచాకిరి,బానిసత్వం వంటి రూపాల్లో ఉంటుందన్నారు వీటిపై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు తెలియజేశారు.మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించటం తో పాటు దానికి వ్యతిరేకంగా పాటుపడాల్సిన అవశ్యకత గూర్చి ప్రజలను చైతన్య పరచడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్దులు పాల్గొన్నారు

## బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన. వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు

నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం. అంటున్న వైసీపీ నాయకులు.

ప్రజలను ప్రభుత్వం మోసం చేసింది అంటు ధ్వజమెత్తిన హుకుంపేట వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్





**పెన్ పవర్ హుకుంపేట జూలై 30** హుకుంపేట మండలం హుకుంపేట గ్రామపంచాయతీ డి.చింతల విధి గ్రామంలో హుకుంపేట మండల వైసీపీ అధ్యక్షులు పాంగి అనిల్ , ఉపాధ్యక్షులు, కాకరి. వెంకటరావు ఆధ్వర్యంలో హుకుంపేట గ్రామస్థాయి కమిటీలు మరియు బాబు సూరిటీ మోసం -గ్యారంటీ కార్యక్రమం గడపగడపకు కార్యక్రమం. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కోటర్ సర్పంచ్ కుమారి సమిడ.వెంకట పూర్ణిమ హుకుంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాకారి బొంజు బాబు సూకూరు ఎంపిటిసి శ్రీమతి సింహాచలం కొంతిలి సర్పంచ్ రేగం రమేష్ ఎక్స్ జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ విశ్వేశ్వరరావు తాడేపుట్టు ఎక్స్ సర్పంచ్ బడ్నైని బొంజు బాబు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చెప్పాలి మహేష్ పూల రామకృష్ణ శివాజీ వెంకట్ తిలక్, మండల కమిటీ సభ్యులు, చినేష్ రావు గడ్డంగి సూరిబాబు సొలోమోను, నూతనంగా ఎన్నుకున్న గ్రామస్థాయి కమిటీ అధ్యక్షులు వండలి. నాగేష్ వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## సీనియర్ ఉపాధ్యాయురాలు రాధాకుమారి సేవలు అభినందనీయం





**గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య**

**గంగవరం, పెన్ పవర్, జూలై 30:**గిరిజన ప్రాంతంలో 40 సంవత్సరాలు పాటు విద్యాభివృద్ధికి కృషి చేసిన సీనియర్ ఉపాధ్యాయులు బి రాధాకుమారి అభినందనీయమని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య అన్నారు.గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, 40 సంవత్సరాల పాటు గిరిజన సంక్షేమ విద్యాశాఖలో ఉపాధ్యాయురాలిగా ఉత్తమబిసేవలందించి పదవి విరమణ చేయనున్న రాధా కుమారి సన్మాన కార్యక్రమం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోలుపల్లి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, మండల విద్యాశాఖ అధికారి టి. మల్లేశ్వరరావు, విశ్రాంత పి ఎం ఆర్ సి ఏవో పేరు నాయుడు ముఖ్య అతిథిలుగా పాల్గొని రాధా కుమారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిడి రుక్మండాయ్య ప్రసంగిస్తూ గిరిజన విద్యాభివృద్ధికి 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రాధా కుమారి సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. గిరిజన విద్యా సేవకు అంకితమైన రాధాకుమారి సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత పరిపాలనాధికారి పేరునాయుడు మాట్లాడుతూ 1985 నుండి రాధాకుమారి ఏజెన్సీ పాఠశాలలో విద్యాభివృద్ధికి సేవలందించారన్నారు. విశ్రాంత గిరిజన సంక్షేమ అధికారులు ప్రసాద్ , ప్రసాద్ బాబు, ఆకులు వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల్లో రాధాకుమారి ఒకరని ఆమె అందించిన సేవలు అభినందనీయం అన్నారు. మండల విద్యాశాఖ అధికారి టి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మార్గదర్శకులని ఆ ఉపాధ్యాయ వృత్తిలో ఎందన్నో తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు రాధాకుమారి 40 సంవత్సరాల సేవలందించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే . కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా రాదా కుమారీ ఎన్నో ఉత్తమ సేవలు అందించారని పదోన్నతులను సైతం వదులుకొని పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయడం ఎంతో ఆనందదాయకమని, అభినందనీయమని పేర్కొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు , రచయితలు ఎన్ ఎం పట్నాయక్, ఇమ్మానియేల్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి వి ఎస్ రామారావు, బి నాగేశ్వరరావు, శ్రీరాములు , బిఎస్ కుమార్ తదితరులు వారి ప్రసంగాల్లో రాధాకుమారి అందించిన సేవలను అభినందించారు. రాధా కుమారి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు ఆమె సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, బంధువులు, పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల తరఫున ఘనంగా సన్మానించారు. ఆమెతో పాటు పనిచేసిన ఉపాధ్యాయులు సహోపాధ్యాయులు ఏజెన్సీ నుండి భారీగా తరలివచ్చారు. రాధా కుమారి తో పాటు గిరిజన సంక్షేమ శాఖలో 1985లో ఉపాధ్యాయుల నియమితులైన ఉపాధ్యాయులు అందరూ కుటుంబ సమేతంగా సన్మాన కార్యక్రమానికి హాజరై ఆనందోత్సవం గా గడిపారు. తమ సర్వీసులో చేసిన సేవలను కష్టనష్టాలను గుర్తు చేసుకున్నారు. వ్యాఖ్యాతగా సీనియర్ ఉపాధ్యాయుని ఉమాదేవి వ్యవహరించారు. పాఠశాల డిప్యూటీ వార్డెన్ మడకం లావణ్య, ఉపాధ్యాయులు లక్ష్మి, భవాని, లలిత, సత్యవతి, మీనా కుమారి, ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ శేఖర్ బాబు, విశ్రాంత గ్రంథాలయ అధికారి వి. లక్ష్మయ్య, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రాంబాబు, అడ్డతీగల, గంగవరం మండల యూటీఎఫ్ గౌరవ అధ్యక్షులు పి రాంబాబు, చి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.





## పెట్రోల్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి -

- ఏఐటీయూసీ డిమాండ్
- జిల్లా అధికారులను చర్యలకు పిలుపునిచ్చిన యూనియన్




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,జూలై 30:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో జి.సి.సి. మరియు ఐ.టి.డి.ఎ. ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని, కార్మికుల పట్ల జరిగుతున్న అన్యాయాలను ఖండిస్తూ జీ.సీ.సీ. మరియు ఐ.టి.డి.ఎ. పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి సోమేష్ మాట్లాడుతూ, పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.ను పట్టించుకోకుండా యాజమాన్యం వ్యవహరిస్తోందని విమర్శించారు. నిర్ణీత పని గంటలు పాటించడం లేదని, కార్మిక చట్టాల ప్రకారం కల్పించాల్సిన ఈ.ఎస్.ఐ. వైద్యం, పీఎఫ్ రికవరీ వంటివి సరిగ్గా అమలవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్టు పేర్కొన్న సోమేష్, తక్షణమే అన్ని కేటగిరీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అదనపు పని గంటలకు ఓవర్టైమ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల జీతాలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, జీత వివరాలను పే స్లిప్పుల రూపంలో అందించాలని, అన్ని అవసరమైన సదుపాయాలను జీ.సి.సీ. మరియు ఐటిడిఎ యాజమాన్యం కల్పించాలి అన్నారు.ముఖ్యంగా థర్డ్ పార్టీ మ్యాన్పవర్ ఏజెన్సీలను రద్దు చేసి, పెట్రోల్ బంక్లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను జి.సి.సి. ఉద్యోగులుగా పరిగణించాలని, లేదంటే ఉద్యమ మార్గంలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు, శ్రీకాంత్, సహాయ కార్యదర్శి మోహన్, కోశాధికారి శ్రీకాంత్, నాయకులు రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సంకాడ గ్రామపంచాయతీలో బదిలీపై వెళ్లిన సిబ్బందికి ఘన సన్మానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 30**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించి, ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న సిబ్బందిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ ప్రతినిధులు, మరియు మాజీ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సిబ్బంది గ్రామ అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారని ప్రశంసించారు. వారి సేవలను స్మరించుకుంటూ, పంచాయతీ అభివృద్ధికి వారు చూపిన కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ఇటీవల బాధ్యతలు చేపట్టిన సిబ్బంది కూడా ఇదే ఉత్సాహంతో పనిచేయాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, "బాధ్యత గల సిబ్బందితో పని చేయడం ఓ మంచి అనుభవం. వీరి సేవలను గ్రామం ఎప్పటికీ మరిచిపోదు" అని తెలిపారు. బదిలీపై వెళ్లిన సిబ్బంది కూడా ఈ సందర్భాన్ని స్ఫూర్తిదాయకంగా భావిస్తూ, తమ అనుభవాలను గ్రామ ప్రజలతో పంచుకున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ%ు%వైస్ ఎంపీపీ లోత దేముడు,పంచాయతీ కార్యదర్శి జ్యోతి రాణి,కూటమి నాయకులు మామిడి నాగేంద్ర,మాజీ వాలంటీర్లు, గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొని, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.



# వయో వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు
# తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవంగా చూసుకుందాం





- అభిప్రాయాలు, సూచనలు పంచుకున్న హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, అధికారులు
- కలెక్టరేట్లో తల్లిదండ్రులు, సీనియన్ సిటిజన్ల పోషణ %ద% సంక్షేమ చట్టం-2007పై అవగాహన సదస్సు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 30** :తల్లిదండ్రులను, వృద్ధులను ప్రేమతో చూసుకుం దామని, అన్ని విధాలుగా గౌరవిద్దామని అధి కారులు, హెరిటేజ్ ఇండియా ప్రతినిధులు పిలుపునిచ్చారు. నేటి యువతరం తల్లిదం డ్రులను, వృద్ధులను గౌరవించి నడుచుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. వృద్ధుల సంక్షేమం, సంరక్షణ కోసం వచ్చిన చట్టం ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధ వారం జరిగిన వన్ డే వర్క్ షాప్ లో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు భాగ స్వామ్యమయ్యారు. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ %ద% సంక్షేమ చట్టం – 2007పై సుదీర్ఘంగా చర్చించారు. అమలు విషయంలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన పెంచుకున్నారు. సదస్సులో భాగంగా హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులైన సీనియర్ జర్నలిస్టు చదలవాడ ప్రసాద్, అడ్వకేట్ కొంగారపు గణపతిలు పలు విషయాలపై అధికారులకు అవగాహన కల్పించారు. వృద్ధులకు అన్ని విధాలుగా సహకరించాలని, కొన్ని ప్రత్యేక అవసరాల్లో ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. కార్యాలయాలు, ఆసుపత్రులు, పోలీసు స్టేషన్లలో వారికి సులభంగా సేవలందించాలని చెప్పారు. చట్టం అమలు విషయానికి వస్తే ఆర్డీవోలు ట్రిబ్యునల్ అధికారిగా వ్యవహరిస్తారని, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ మెంబర్ కన్వీనర్ గా ఉంటారని చెప్పారు. 60 రోజుల్లో సంబంధిత సమస్య పరిష్కారం కాని సమయంలో ఫిర్యాదుదారు అప్పీలేట్ ట్రిబ్యునల్ అయిన జిల్లా కలెక్టర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సివిల్ కోర్టుల పరిధిలో ఉన్న ఫిర్యాదుల విషయంలో ట్రిబ్యునల్ అధికారి జోక్యం చేసుకోరాదని స్పష్టం చేశారు. రాయితీపై వైద్య సహాయం అందించాల్సి ఉందని, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలను అందించాలని హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించేలా 150 మందికి సరిపడే విధంగా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 80 ఏళ్ల వయసు దాటిన వృద్ధులకు ప్రభుత్వం రూ.5 లక్షల వరకు బీమా కల్పిస్తుందని, దీనిపై అవగాహన కల్పించి సహకారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులను, వృద్ధులను సరిగ్గా చూసుకోకపోతే సంబంధిత వారసుల ఆస్తి హక్కు కూడా ఆటోమేటిక్ గా రద్దవుతుం దని స్పష్టం చేశారు. గిఫ్ట్ డీడ్ విషయంలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలను అనుసరించి ముందుకెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వృద్ధుల కోసం కేజీహెచ్ లో సాయంత్రం పూట ప్రత్యేక ఓపీ వయో వృద్ధుల సౌకర్యార్థం కేజీహెచ్ లో సాయంత్రం 4.00 నుంచి 6.00 గంటల వరకు ప్రత్యేక ఓపీ నిర్వహిస్తున్నట్లు కేజీహెచ్ ఆర్ఎంవో బంగారయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. అలాగే కొంతమంది గుర్తు తెలియని వృద్ధులు, భిక్షాటన చేసుకునే వారు అనారోగ్యంతో వస్తే వారి కోసం ప్రత్యేక సేవా వార్డు ద్వారా సేవలందిస్తున్నట్లు తెలిపారు. వీరికి సేవలను మరింత విస్తృతం చేసేందుకు గాను యంత్రాంగం నుంచి సహకారం కావాలని, ప్రత్యేక సహాయకులను కేటాయించాలని ప్రస్తావించారు.టై బ్యాంక్ లో అందరూ స్వచ్ఛందంగా చేరాలి వయో వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు గాను పైలట్ జిల్లా విశాఖపట్టణంలో అమలు చేస్తున్న టైం బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అందరూ స్వచ్ఛందంగా చేరాలని నిర్వాహకులు కోరారు. తగిన విధంగా తోడ్పాటు అందించాలన్నారు. టైం బ్యాంక్ విధానం దేశంలో 2019లో ప్రారంభమయ్యిం దని, చాలా నగరాల్లో అమలవుతుందని ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్టణంలో 12 పిన్ కోడ్ లాగిన్ ఏరియాల్లో అమలవుతుందని వివరించారు. ఇందులో ఆర్థిక లావాదేవీలు ఉండవని, పరస్పర సహకారం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారంతా చేరొచ్చని వివరాలకు ఫోన్ 9440301311 నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాలు, సినీయర్ సిజిజన్ల సంక్షేమ శాఖ ఏడీ కవిత, భీమిలి ఆర్డీవో సంగీత్ మా థుర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు సత్తిబాబు, మాధవి, సత్యపద్మ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో వైసీపీ నాయకుల సమావేశం
## నేడు-భవిష్య కార్యాచరణపై చర్చ

మండల కమిటీ సభ్యులకు పరిచయ కార్యక్రమం




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 31**:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జీకే వీధి మండల కేంద్రంలో నేడు (31-07-2025) ముఖ్య సమావేశం జరగనుంది. మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది అని వైసిపి మండల అధ్యక్షులు కంకిపాదు గిరిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ఇటీవల మండల కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యుల పరిచయం కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా పార్టీ భవిష్య కార్యాచరణపై, ముఖ్యంగా గ్రామ/పంచాయతీ కమిటీల ఏర్పాటు, "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" అనే అంశంపై సమగ్ర చర్చ జరగనుంది. ఈ సమావేశానికి మండలంలోని వైసీపీ శ్రేణులు, గ్రామ, పంచాయతీ స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా స్థాయి అనుబంధ సంఘాల నాయకులు తప్పకుండా హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బోయిన కుమారి, వైస్ ఎం.పి.పి. లోతా దేముడు లు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

## వైసిపి గ్రామపంచాయతీ కమిటీలు ఏర్పాటు.



**అనంతగిరి జూలై 30 పెన్ పవర్.** అరకులోయ నియోజకవర్గం,అనంతగిరి మండలంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాలతో 24 గ్రామ పంచాయతీలలో గ్రామ కమిటీల ఏర్పాటును శరవేగంగా చేపడుతున్నట్లు వైసీపీ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామ పంచాయతీలలో ఇప్పటి వరకు 19 పంచాయతీలలో గ్రామ పంచాయతీ కమిటీ ఏకగ్రీవ ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. అందులో భాగంగా కోనాపురం,బొర్ర,అనంతగిరి,ఎగువ శోభ పంచాయతీలలో గ్రామ పంచాయతీ కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ శెట్టి నిలవేణి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ విధివిధానాలను నూతన కమిటీ సభ్యులకు వివరించారు. అదే విధంగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో నిర్వహించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన పై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దూరు గంగన్న దొర.ప్రధాన కార్యదర్శి డేనియల్.సర్పంచ్ లు గుబయి అప్పలమ్మ,కొర్రా సింహాద్రి, సన్యాసిరావు,జే సి ఎస్ కన్వీనర్ నవీన్,వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు శెట్టి ఆనంద్ రఘునాథ్. తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా
## మచ్చల మంగతల్లి ప్రమాణ స్వీకారం





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 30:** పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా బీజేపీ నేత మచ్చల మంగతల్లి బుధవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుంచి పాంగి శివాజీ సహా ఇతర కూటమి సభ్యులు కూడా కమిటీ మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్. గంగులయ్య మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతాల్లో అనేక వాణిజ్య పంటలు, మిల్లెట్లు, అపరాలు సేంద్రియంగా పండిస్తున్న రైతులకు మద్దతు ధర, శీతల గిడ్డంగులు, మార్కెట్ సదుపాయాలు వంటి అంశాల్లో కృషి చేయడం అవసరం" అని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా గిరిజన రైతులకు ఆర్థికంగా మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మచ్చల మంగతల్లితో పాటు తెదేపా నుంచి ఎన్నికైన సభ్యులు, జనసేన పార్టీ నుంచి మెంబర్‌గా ప్రమాణం చేసిన పాంగి శివాజీని జనసేన నాయకత్వం అభినందించింది. కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, జనసేన జిల్లా ఉపాధ్యక్షురాలు కిల్లంగి పద్మ, అధికార ప్రతినిధి బొంకులా దివ్యాలత, పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నాగేష్, వంపూరు సురేష్, సలేబు అశోక్, మజ్జి సత్యనారాయణ, దేవేంద్ర ప్రసాద్, లంకేలా పవన్, %ూాజూ% మెంబర్ వంపూరు రమేష్, భాను ప్రసాద్ తదితరులు తమ హాజరుతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బీజేపీ, తెదేపా నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ పరిశీలించిన పీఓ..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 30 :** పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా డ్రోన్ ద్వారా యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాచిపెంట మండలం కొత్తవలసలో డ్రోన్ ద్వారా చేపట్టిన యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాన్ని పీఓ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు వ్యాప్తితో మలేరియా, డెంగ్యూ, చికిన్ గున్యా వంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ ను గిరిజన ప్రాంతమంతా విస్తరించాలని అన్నారు. తదుపరి సాలూరు మండలం పోతన్నవలసలోని వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మలేరియా నివారణ స్ప్రే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తోనాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు జారీచేశారు. ఈ పర్యటన లో డీఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు.రహదారి, కల్పించాలి.



బాలేసు గూడా గ్రామస్తులు. డిమాండ్.





**గుమ్మలక్ష్మీపురం జూలై 30.పెన్ పవర్.** లోవముూ ప్రాంతంలో త్రాగునీరు సరైన రహదారి లేక కొన్ని గ్రామాలు ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ఆ సమస్యలు పరిష్కరించినప్పటికీ కొన్ని గ్రామాలు మాత్రం ఇంకా అలానే ఉన్నాయి. అందులో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసు పంచాయితీ.బాలేసు గూడ గ్రామంలో త్రాగునీరు.సరైన రహదారి లేక ఆ గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం నాడు విలేకరులతో బాలేసు గూడ గ్రామస్తులు మాట్లాడుతూ.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మా గ్రామం లో జ్వరాలు తీవ్రత ఎక్కువగా ఉన్నాయి.ఆ పరిస్థితుల్లో కూడా అంబులెన్స్ రావడానికి సరైన రహదారి లేక.అత్యవసరమైతే ఆ పేషెంట్ ను డోలిమొత్తల్లో తీసుకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు పత్రికా విలేకరులతో అన్నారు. అలాగే కొన్ని సంవత్సరాలుగా త్రాగునీరు సమస్య కూడా ఉందని మా గ్రామస్తులమంతా ఊట బావి నీటిని త్రాగుతున్నాము,ఆ బావి వర్షాకాలంలో పూర్తిగా కలుషితమైన బురద నీటితో ఉంటుంది అయినా తప్పని పరిస్థితుల్లో ఆ నీటిని త్రాగుతున్నామ.వేసవికాలంలో అయితే పూర్తిగా అడుగంటి పోతుందని. ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు మా గ్రామస్తులము విన్నపించుకున్నాము కానీ దానికి ఇప్పటికీ శూన్యంగా మిగిలింది అని ఆ గ్రామస్తులు అన్నారు.ఇప్పటికైనా మా సమస్యను అర్థం చేసుకొని స్థానిక ఎమ్మెల్యే తోయికి జగదీశ్వరి మేడం. మరియు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరిస్తారని మీడియా ద్వారా కోరుతున్నామని గ్రామస్తులు అన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించిన సీఐ



**గుమ్మలక్ష్మీపురం జులై 30 పెన్ పవర్.** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఎల్విన్ పేట చెక్ పోస్ట్ వద్ద సీఐ హరి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు. ఈ సందర్భంగా సిఐ హరి మాట్లాడుతూ.ఆంధ్ర ఒడిశా సరిహద్దు కావడంతో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శివ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాని స్మార్ట్ మీటర్లు మాకు వద్దు




**పద్మనాభం, పెన్ పవర్, జులై 30** :ఆదాని విద్యుత్ మీటర్లు నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని! సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో పద్మనాభం లో సంత బయలు ప్రాంతంలో ఆదాని స్మార్ట్ మీటర్లను మీ ఇంటికి బిగించకుండా అడ్డుకోవాలని సిపిఎం పార్టీ ఇంటింటికి ప్రచారం బుధవారం చేస్తూ కరపత్రాలు పంచుతూ స్టిక్కర్లు అంటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తు! ఈ సందర్భంగా సిపిఎం పార్టీ భీమిలి జోన సహాయ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ ఆదాన్ని స్మార్ట్ మీటర్ల వల్ల ప్రతి ఇంటికి 9600 నుండి 12000 వరకు భారం పడుతుందని! 96 నెలలు మన కరెంట్ బిల్లులో కట్ చేసుకుంటా రని! రిమోట్ సిస్టంతో కరెంటు ఆన్ అండ్ ఆఫ్ అవుతుందని! భవిష్యత్తులో కరెంటు రాత్రికొక రేటు పగలు ఒక రేటు ఉంటుందని! కరెంట్ బిల్లు కట్టడం మనకి తలకు మించిన భారం అవుతుందని! ఇప్పటికే నిత్యవసర ధరలు గ్యాస్ పెట్రోలు విద్య వైద్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని! ఈ మీటర్లు బిగిస్తే మనకి మరింత భారం అవుతుందని! ప్రతి ఒక్కరూ ఆదాని మీటర్లను వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ పిలుపునిస్తుంది.

ఈ కార్యక్రమంలో కే సీతాదేవి నాయకులు పంపాను సూర్యనారాయణ, ములపర్తి అప్పారావు సింగిడి రాము ఎం. రవణ పొగరు అప్పారావు చిన్న పద్దు పెద్ద పద్దు! తదితరు ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.

## పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంగాతల్లిని సన్మానించిన బీజేపీ నాయకులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జులై 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మార్కెట్ యార్డు కమిటీ నూతన ఛైర్మన్‌గా బీజేపీ నాయకురాలు మచ్చల మంగాతల్లి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి మండలంలోని బీజేపీ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు ఆమెకు దుస్సాలు కప్పి, శాలువాతో సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమానికి పాడేరు టీడీపీ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వంపురి గంగులయ్య పాల్గొన్నారు. అదేవిధంగా గూడెం కొత్త వీధికి చెందిన బీజేపీ ఎంపీటీసీ మరియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షురాలు రీమల రాజేశ్వరి, మండల బీజేపీ అధ్యక్షుడు కాకురు శేఖర్, జిల్లా నాయకులు ఎం. రామ్ కిరణ్ కుమార్, రీమల పాల్, అల్లూరి జిల్లా ఐటీ కన్వీనర్ పండ ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అత్యుత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మచ్చల మంగాతల్లి నాయకత్వంలో పాడేరు మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందుతుందని, రైతులకు అనుకూలంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేజీబీవీను సందర్శించిన సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్



**గుమ్మలక్ష్మీపురం జులై 30. పెన్ పవర్.** మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం నాడు సర్పంచ్ గౌరీ శంకర్ సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీ చర్చ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్ మాట్లాడుతూ. విద్యార్థినుల సమస్యలు,వారి అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రస్తుతం పాఠశాలలో 283 మంది విద్యార్థినులు చదువుతున్నారు.అయితే,వారికై కేవలం 15 మరుగుదొడ్లు మాత్రమే ఉండటంతో,మరిన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారని ఆయన అన్నారు.అలాగే ఫిజికల్ సైన్స్ టీచర్ పోస్టు గతం నుండి ఖాళీగా ఉందని విద్యార్థులు తెలియజేయాగ.దీనిపై ప్రిన్సిపాల్ రంజని ను ప్రశ్నించగా,ఆ పోస్టు మంజూరైందని ఇంకా వీధిలోకి రాలేదని తెలిపారు.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ విద్యార్థినిలు ఒకే గదిలో ఉండటంతో చదువుకు అంతరాయం ఏర్పడుతోందని విద్యార్థులు వారితో విన్నవించారని.అన్నారు.

విద్యకు పెద్దపీట వేస్తూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో "నాడు-నేడు" పథకంలో మంజూరైన కొత్త భవనం ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో,మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులపై ప్రభావం చూపుతున్నది.హిస్టరీ గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కూడా పూర్తిగా మంజూరు కాలేదని. అలాగే

వంటశాల,ఆహార పదార్థాలు వడ్డించే ప్రాంతమంతా కూడా సరిగ్గా లేదని.వంటశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. పాఠశాల రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త మొక్కలను గ్రామపంచాయతీ సహకారంతో తొలగించడం జరిగిందని.విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉండాలి అంటే,ప్రభుత్వమే బాధ్యతగా మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలి. విద్యను అందని ద్రాక్షలా మారనీయకుండా,వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సర్పంచ్ అన్నారు.
సర్పంచ్, గుమ్మలక్ష్మీపురం

## ఎన్ఏడి ఫ్లైఓవర్ పనులు పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, జూలై 30 :** జీవీఎంసీ 90వ వార్డు, ఎన్ఏడి కొత్త రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. గత కొంతకాలంగా ఎన్ఏడి లో జరుగుతున్న ఆర్ఓబి పనుల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ఎమ్మెల్యే గణబాబుతో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ ఉన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ఎన్ఏడి ఫ్లైఓవర్ ఆర్ఓబి పనులను శరవేగంగా జరుగుతున్నాయని, తొరగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# అన్నా క్యాంటీన్ లో రాత్రి భోజనాలను పరిశీలన

● జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోనల్ కమిషనర్ శివప్రసాద్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జూలై 30 :** అన్నా క్యాంటీన్ల లో పరిశుభ్రమైన రుచికరరం తో కూడిన భోజనాన్ని ప్రజలకు అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఆయన జీవీఎం సీ జోన్ 3 పరిధిలోగల ఎంవిపి కాలనీ అన్న క్యాంటీన్లో రాత్రి భోజనాలను, సదుపాయాలను, పరిశుభ్రతను జోనల్ కమిషనర్ శివప్రసాద్ తో కలిసి పరిశీలించారు .ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా ఎంవిపి అన్నా క్యాంటీన్లో భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం రుచిని పరిశుభ్రతను వేడిగా అందుతుందా లేదా అని అడుగగా విద్యార్థులు స్పందిస్తూ పరిశుభ్రమైన భోజనం అందుతుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం క్యాంటీన్ లో భోజనం వడ్డిస్తున్న విధానాన్ని, భోజనం టోకెన్లను ఇస్తున్న పద్ధతిని పరిశీలించారు, క్యాంటీన్ అంతా కలియ తిరిగి పరిసరాలు పరిశుభ్రత, త్రాగునీరు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడుతూ రోజు తయారు చేస్తున్న ఆహార పదార్థాల వివరాల ను, ఎన్ని గంటలకి క్యాంటీన్ ప్రారంభిస్తున్నారు అని ఆరా తీస్తూ మన ఇంటిలో భోజనం వడ్డించే మాదిరిగా అన్నా క్యాంటీన్లో కూడా ఆహారం తీసుకుంటున్న వారికి సహనంతో రుచికరమైన ఆహారాన్ని అందించా లని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం టిటిడి కూడలి వద్ద వీధిలైట్ల పనితీరును, సిసిఎంఎస్ బాక్సులను పరిశీలించారు . వీధిలైట్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సమీపంలోనున్న చికెన్ షాప్ వద్ద మాంసాన్ని పరిశీలించి రోజుకు ఎంత మాంసం అమ్ముడు అవుతుంది? వాటి వ్యర్థాలను ఎలా తరలిస్తున్నారన్న వివరాలను ఆరా తీశారు. సమీపంలో ఉన్న వ్యాపారస్తులు వద్ద తప్పనిసరిగా డస్ట్ బిన్ లు ఉండాలని , వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయ కుండా డస్ట్ బిన్ ల లో మాత్రమే వేయాలని కొనుగోలుదారులకు కూడా అవగాహన కల్పించాలని వారికి కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, సహాయక వైద్యాధికారి బి.ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలియజేయాలన్నారు.



జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జులై 30 :** అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవ డానికి ముందుకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 30, 45, 27(యు.ఎల్. సి) లకు లోబడి నిరభ్యం తకర భూముల్లో 2019, 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్సీసీ స్లాబ్ లేదా రేకులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు మీసేవ, గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబరు 31లోగా రెగ్యుల రైజ్ చేసుకోవడానికి ఆధారాలతో దరఖాస్తు చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు కన్వియన్స్ డీడ్ లను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాటాకు పూరిళ్లకు ఇది వర్తిసుందని. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామని. కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని మరియు 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలియజేయాలన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి 151 నుంచి 300 గజాలలోపు ఆక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలని. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని వివరించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందని. 450 గజాలకు మించి ఆక్రమణలలో ఉన్నవారు బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందని తెలియజేసి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా రెగ్యులరైజ్ చేసుకునేందుకు ముందుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం(పి జి ఆర్ ఎస్)లలో వచ్చిన అర్జీల పరిష్కారంలో ప్రత్యేకశద్ధవహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అర్జీలను పూర్తిగా పరిశీలించి, అర్థంచేసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. తహశీల్దార్లు ప్రతిరోజు మొదటిపనిగా తమ కార్యాలయానికి వచ్చిన అర్జీలను పరిశిలించాలని, పిర్యాదుదారునితో నేరుగా మాట్లాడాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. తహశీల్దారు పంపిన రిపోర్టు ఏ స్థాయిలోను వ్యతిరేకించలేని విధంగా వాస్తవాలతో సమాధానం తెలపాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి భూమిని ఖాళీ చేయించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన విఆర్ఓల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీలేఖ, భీమిలి రెవెన్యూ డివిజన్ అధికారి సందీప్ మాథుర్, జిల్లా రెవిన్యూ అధికారి బి.హెచ్.భవాని శంకర్, సర్వే శాఖ సహాయ సంచాలకులు సూర్యారావు, మండల రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులు పెట్టుటలో విజ్ఞతతో వ్యవహరించాలని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు





● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 30 :**సోషల్ మీడియాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచితమైన పోస్టులు పెట్టి కుల, మత, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారిపైన, వారిని ప్రోత్సహించే వారిపై నా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 30నహెచ్చరించారు.

సోషల్ మీడియా ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రస్తుత తరుణంలో వాస్తవాలను వక్రీకరిస్తూ మతాలను, కులాలను, రాజకీయ పార్టీలను రెచ్చగొడుతూ వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ ట్విట్టరు, ఫేస్ బుక్, ఇనస్టాగ్రాం, యూట్యూబు, టెలిగ్రాం, వాట్సాప్, లింకిడిన్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ లో ఎవరికి తోచిన విధంగా వారు పోస్టులు పెట్టి మతాలు, కులాల, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొడు తూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసుశాఖ ప్రత్యేకంగా నిఘా పెట్టిందన్నారు. ఇందుకుగాను ఒక పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా నియమించి, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.డెంకాడ మండలం టి.కల్లాలు (చిన మోపాడ) లోగల క్రైస్తవ చర్చి ఆవరణంలోగల యేసు క్రీస్తు విగ్రహంపై ఒక చెట్టు కొమ్మ పడిపో వడం వలన విగ్రహం పాడైపోతే, వాస్తవం తెలుసుకోకుండా గోపీనాధం సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు నాడిశెట్టి శాంతారావు అనే వ్యక్తి సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టు పెట్టడంతో అతడిపై డెంకాడ పోలీసులు కేసు నమోదు చేసి, విచార ణ చేపట్టి, అరెస్టు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ప్రజలు సోషల్ మీడియా ప్లాట్ఫారమ్స్ అయిన ట్విట్టరు, యూట్యూబు, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రాం, లింర్డిన్ వంటి సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నవారు విజ్ఞతతో వ్యవహరించా లన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టేటపుడు ఇతరుల మతాలు, కులాలు, మనోభావాలకు, వ్యక్తిత్వానికి భంగం కలిగించకుండా ఉండాల న్నారు. పోస్టుల్లో వాస్తవాలను వక్రీకరించడం, వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు చేయడం వలన ఇతరుల మనోభావాలు దెబ్బతింటా యన్న వాస్తవాన్ని ప్రతీఒక్కరూ గమనించాల న్నారు.యువత, ప్రజలు సోషల్ మీడియాను పాజిటివ్ కోణంలో వినియోగించుకొని, సాంకేతి కతను అందిపుచ్చుకొని,నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉన్నామని ఇతరు లచే గుర్తింపుకు విద్వేషాలు రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపైనా, వారిని ప్రోత్సహించే వారిపైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ నెటిజనులను హెచ్చరించారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 30 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వైయస్ జగన్ పర్యటనకు రాకూడదు

**నెల్లూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతలకు పోలీసుల నోటీసులు**

**నెల్లూరు: పెన్ పవర్, జూలై 30 :** వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నెల్లూరు పర్యటన వేళ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంక్షల విధింపు కనిపిస్తోంది. వైయస్ జగన్ పర్యటన హైలైట్ కావొద్దని టీడీపీ కుట్రలు చేస్తోంది. ఇప్పటికే వైయస్ఆర్‌సీపీ నేతలకు, కార్యకర్తలకు పోలీసులతో బెదిరింపులు తెర లేపారు. జనసమీకరణ జరగొద్దని మైకులతో ప్రచారం చేయిస్తోంది. పోలీస్ సెక్షన్ 30 అమల్లో ఉందని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తోంది. ఇప్పటికే జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లా నేతలకూ పోలీస్ నోటీసులు జారీ అయ్యాయి. ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకులకు నోటీసులు చేరాయి. తాజాగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిలకు పోలీసులు నోటీసులు అందజేశారు. వైయస్ జగన్ పర్యటనకు రాకూడదంటూ అందులో పేర్కొన్నారు. అదే సమయంలో.. కేసులు పెడతామంటూ కార్యకర్త స్థాయి వాళ్లకూ పోలీసు బెదిరింపులు వెళ్తుండడం గమనార్హం.

మాజీ మంత్రి కాకాణితో ములాఖత్‌తో పాటు టీడీపీ గుండాల చేతిలో తృటిలో దాడి నుంచి తప్పించుకున్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని వైయస్ జగన్ పరామర్శించాల్సి ఉంది. సాధారణంగానే.. వైయస్ జగన్ వస్తున్నారంటే జనం తండోపతండాలుగా తరలి వస్తారు. అందునా కూటమి ప్రభుత్వ వ్యతిరేకత అనేది వైయస్ జగన్ పర్యటన రూపంలో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఆయన పర్యటనలకు జనాన్ని దూరం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు.

ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మండల స్థాయి నాయకులకు నోటీసులు చేరాయి. తాజాగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిలకు పోలీసులు నోటీసులు అందజేశారు. వైయస్ జగన్ పర్యటనకు రాకూడదంటూ అందులో పేర్కొన్నారు

# నెల్లూరులో వైయస్ జగన్ పర్యటనను అడ్డుకునే కుట్ర

- జిల్లాలో 2 వేల మందికి నోటీసులిచ్చిన పోలీసులు
- కూటమి సర్కార్‌పై వైయస్ఆర్‌సీపీ నేతలు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఫైర్
- నెల్లూరు వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి
- చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో రాక్షస పాలన
- పోలీసులను అడ్డం పెట్టి వైయస్ఆర్‌సీపీ నేతలకు బెదిరింపులు
- వైయస్ జగన్ నెల్లూరు పర్యటనను అడ్డుకోవడమే చంద్రబాబు లక్ష్యం
- ఎన్ని కుట్రలు పన్నినా వైయస్ జగన్‌ను నిలువరించలేరు
- స్పష్టం చేసిన ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు: పెన్ పవర్, జులై 30** నెల్లూరులో మాజీ సీఎం వైయస్ జగన్ పర్యటనను అడ్డుకునేందుకు చంద్రబాబు డైరెక్షన్‌లో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కుట్రలో భాగంగా పోలీసులు ఇప్పటికే జిల్లాలో రెండు వేల మందికి నోటీసులు జారీ చేశారని మండిపడ్డారు. మహిళా నేతల ఇంటికి అర్ధరాత్రి సమయాల్లో వెళ్ళి నోటీసుల పేరుతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైయస్ జగన్ పర్యటనకు ఎవరూ వెళ్ళకూడదంటూ ప్రభుత్వమే అడ్డుకోవడం చూస్తుంటే అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని అడ్డుకోవాలనుకునే అవివేకమే కనిపిస్తోందని అన్నారు. ఇంకా వారేమన్నారంటే...

**ప్రభుత్వ ఒత్తిడి తట్టుకోలేక ఎస్పీ సెలవుపై వెళ్లిపోయారు:**

**వైయస్ఆర్‌సీపీ జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్ రెడ్డి**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గురువారం నెల్లూరు పర్యటనకు రానున్నారు. అక్రమ కేసుల్లో జైలుపాలైన మా పార్టీ నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి రావాలని నిర్ణయించుకుంటే పోలీసుల ఆంక్షల వల్ల రెండుసార్లు వాయిదా పడింది. హెలిప్యాడ్ కి స్థలం కేటాయింపు దగ్గర నుంచి నాయకులను అడ్డుకోవడం వరకు అడుగడుగునా వైయస్ జగన్‌ని రాకుండా చేయాలని కుట్రలు చేస్తున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తోంది. వైయస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇప్పటికే నెల్లూరులో 2 వేల మందికి పైగా నోటీసులిచ్చారు. పట్టాభిరామిరెడ్డి అనే 75 ఏళ్ల వృద్ధుడికి కూడా నోటీసులిచ్చారు. అర్ధరాత్రి 1.26 గంటలకు టూటౌన్ ఎస్సై ఒక మహిళ కార్పొరేటర్‌ను నిద్రలేపి నోటీసులిచ్చి వెళ్లారు. వారితో కనీసం ఒక మహిళా కానిస్టేబుల్‌ను కూడా తీసుకురాలేదు. జగన్ కార్యక్రమానికి వెళితే మీ వాహనాలను సీజ్ చేస్తామని కిరాయి వాహనాల యజమానులకు నోటీసులిచ్చారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చూడలేక, వాటిలో భాగంకాలేక, అధికార పార్టీ పెట్టే ఒత్తిడిని తట్టుకోలే జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రేపటి వైయస్ జగన్ పర్యటను ఆపలేరు. వైయస్ జగన్ కోసం వచ్చే జన ప్రభంజనాన్ని అడ్డుకోలేరు. వైయస్ పర్యటనలకు జనాన్ని రాకుండా అడ్డుకోవడమంటే అరచేతితో సూర్యకిరణాలను ఆపాలనుకోవడమే అవుతుంది.

**ప్రశాంతమైన నెల్లూరులో ప్రతీకార రాజకీయాలకు తెరదీశారు:**

దశాబ్దాలుగా ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాలో ప్రతీకార రాజకీయాలకు తెరదీస్తున్నారు. సీనియర్ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి మీద టీడీపీ గూండాలు దాడి చేసి ఫర్నీచర్ పగలగొట్టి కారు మీద పెట్రోల్ పోసి తగలబెడితే, ఇంటిని ధ్వంసం చేస్తే నిందితుల మీద పోలీసులు కనీసం కేసులు కూడా నమోదు చేయలేదు. మరీ విచిత్రంగా దాడి జరిగిన సమయంలో పోలీసులే అక్కడే ఉండి కూడా గూండాలను అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఇదంతా చూస్తుంటే మనం ప్రజాస్వామయంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. ప్రజా సమస్యల మీద వైయస్ జగన్ బయటకొచ్చి మాట్లాడుతుంటే ఈ ప్రభుత్వం తట్టుకోలేకపోతోంది. గుంటూరు, పొదిలి, సత్తెనపల్లి, బంగారుపాళ్యం పర్యటనలకు వెళితే అక్కడి నాయకులను అక్రమంగా నిర్బంధించారు. పర్యటన తర్వాత వందలాది మంది వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేశారు. ఆఖరుకి ప్రమాదవశాత్తు జరిగిన మరణాన్ని కూడా వైయస్ జగన్ మీదకి నెట్టి క్షుద్ర రాజకీయం చేశారు. ప్రజా సమస్యలను వినిపిస్తున్న సాక్షి ఛానెల్ మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఎంతసేపటికీ వైయస్ జగన్‌ని అడ్డుకోవాలని, వైయస్ఆర్‌సీపీని లేకుండా చేయాలనే ఆరాటం తప్ప, ఓటేసిన ప్రజలకు న్యాయం చేద్దామని, ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకుందామన్న ఆలోచన చంద్రబాబుకి, లోకేష్‌కి ఉన్నట్టు కనిపించడం లేదని ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి మండిపడ్డారు.

**వైయస్ జగన్ పర్యటనను అడ్డుకోలేరు: ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి**

గత వారం పది రోజులుగా నెల్లూరులో నెలకొన్న పరిస్థితులు చూస్తే కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నది రాక్షస పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది. నెల్లూరులో జిల్లాలో మా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పర్యటనను అడ్డుకోవడానికి కూటమి నాయకులు చేయని ప్రయత్నం లేదు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి కార్యక్రమానికి రాకుండా చేయాలని చూస్తున్నారు. హెలిప్యాడ్ కి అనుమతుల విషయంలోనూ పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా వైయస్ జగన్ పర్యటనను అడ్డుకోలేరు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన నాయకుడు వైయస్ జగన్‌ను కలవనివ్వకుండా జనంను ఆంక్షల పేరుతో కట్టడి చేయాలనుకోవడం చంద్రబాబు అవివేకం. ప్రజలు స్వచ్ఛందంగా ఆయన వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారనేందుకు గతంలో జరిగిన పర్యటనలే నిదర్శనం. ప్రశాంతంగా జరిగే పర్యటనలను కావాలనే రెచ్చగొట్టి, కార్యకర్తలను, అభిమానులు ఇబ్బందిపెట్టి విఫలం చేయాలని పోలీసులను పావులుగా చంద్రబాబు, లోకేష్‌లు వాడుకుంటున్నారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

# ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అవగహన సదస్సు





**ములగాడ, పెన్ పవర్, జులై 30** :58 వార్డ్ శ్రీహరిపురం , సబ్ స్టేషన్ నందు
విదేశీ తరహాలో విశాఖ నగరంలో కూడా భూగర్భ విద్యుత్ కేబుల్ వైర్లు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ గణబాబు తదుపరి ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం గృహ వినియోగదారులకు అవగహన సదస్సు లొలి ముఖ్య అతిథిగా పాల్గొవడం జరిగింది.
గణబాబు మాట్లాడుతూ పథకం వలన ప్రతి ఇంటికి సోలార్ యూనిట్ వినియోగించడం వలన అతి తక్కువ కరెంట్ బిల్లు వస్తుందని అన్నారు తిరిగి మీకు విద్యుత్ సంస్థ చెల్లిస్తుంది సోలార్ రూఫ్ టాప్ ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసు కోవాలని కోరారు సోలార్ ఏర్పాటుకు బ్యాంకు లు నుంచి రుణాలు ప్రభుత్వం నుంచి రాయితీ పొందవచ్చు అని అన్నారు
ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అంగ ప్రశాంతి వార్డు కార్పొరే టర్ గల్లా చిన్న వార్డు అధ్యక్షులు కోరాడ శ్రీను , మజ్జి సోమేశ్ , మజ్జి మాలి నాయుడు , మాత శ్రీను , హరి మరియు నక్క లక్ష్మణరావు , పోత బత్తుల శ్రీను , జోజి , మొదలగున్న నాయకులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు నిత్యం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాష్టికాలు

- ఏ మహిళ ప్రశాంతంగా నిద్రపోతోందో చెప్పాలి.
- మహిళలను మోసం చేసే వారికి అండగా మంత్రులు
- మచిలీపట్నంలో మోసపోయిన యువతి జీవితానికి వెల కట్టే యత్నం
- తన అనుచరుడికి అండగా సెటిల్‌మెంట్ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర
- తన కుమార్తెకు న్యాయం చేయాలంటూ బాధితురాలి తల్లి ఆత్మహత్యయత్నం
- మంత్రి కొల్లు రవీంద్ర జోక్యంతో బాధితురాలి విషయంలో పోలీసుల నిర్లక్ష్యం
- రాష్ట్రంలో మహిళల పట్ల కీచకులుగా మారిన కూటమి నేతలు
- ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఫైర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జులై 30** :రాష్ట్రంలో కూటమి పార్టీల నేతలే కీచకులుగా మారి మహిళ మానప్రాణాలను, వారి ఆత్మగౌ రవాన్ని హరిస్తున్నారని ఎమ్మెల్సీ, వైయస్ఆర్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైయస్ఆర్‌సీపీ నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర అనుచరుడి కుమారుడు ఒక యువతిని మోసం చేస్తే, సదరు యువతికి న్యాయం చేయకుండా ఆమె జీవితానికి వెలకట్టేందుకు మంత్రి సెటిల్ మెంట్ చేయడం దారుణమని మండిపడ్డారు. చివరికి తన కుమార్తెకు న్యాయం జరగడం లేదంటూ బాధిత యువతి తల్లి ఆత్మహత్యయత్నం చేసినా కూడా కూటమి నేతల మనస్సు కరగడం లేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన నాటి నుంచి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే.మచిలీపట్నంలో టీడీపీ నాయకులు, మంత్రి కొల్లు రవీంద్ర అనుచరుడు సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి విలువలతో కూడిన విద్య నేర్పిస్తాను అంటూ హరేకృష్ణ పేరుతో ఒక స్కూల్ నడిపిస్తున్నారు. తన స్కూల్‌లో పనిచే స్తున్న యువతిని సుబ్రహ్మణ్యం కుమారుడు ప్రేమించానంటూ, పెళ్ళి చేసుకుంటానని తీసు కుని వెళ్ళి, నాలుగు రోజుల పాటు బయట తిప్పి, తరువాత తిరిగి ఇంటికి తెచ్చి వదిలేశా డు. తనకు న్యాయం చేయాలని బాధిత యువతి కోరితే దానిపై పంచాయతీ చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను ఆశ్రయించాడు. చట్ట ప్రకారం వ్యవహరించాల్సిన మంత్రి కొల్లు రవీంద్ర బాధిత మహిళ జీవితానికి వెలకట్టే ప్రయత్నం చేశాడు. ఇదేనా మహిళల పట్ల సీఎం, డిప్యూటీ సీఎం, హెూంమంత్రి, మంత్రి కొల్లు రవీంద్రకు ఉన్న గౌరవం. తన కుమార్తెకు అన్యాయం చేస్తున్నారంటూ సదరు యువతి తల్లి పోలీస్ స్టేషన్ ఎదుటే పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించడం వల్ల ఆమె ప్రాణాలతో ఉన్నారు. ఈ ప్రభుత్వంలో తమకు న్యాయం జరగదని భావించి ప్రాణం తీసుకునే పరిస్థితి కల్పించారు. కొల్లు రవీంద్ర ఒక మంత్రి గా ఉండి బాధితుల పట్ల ఇంత దుర్మార్గంగా వ్యవహిరంచడం దారుణం. సదరు యువతకి న్యాయం చేయాల్సిన అవసరం లేదా..? మహిళలకు అన్యాయం జరిగితే బాదితులకు అండగా నిలబడాల్సిన స్థానంలో ఉండి, దోషులకు కొమ్ముకాయడం కూటమి ప్రభుత్వం లోనే కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో బాధిత యువతికి న్యాయం చేయకపోతే వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవు. మహిళా హెూంమంత్రిగా అనిత ఫెయిల్ హెూంమంత్రి అనిత ఒక మహిళ అయి ఉండి, మహిళలపై జరిగే అరాచకాలను పట్టించుకోవడం లేదు. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలు ప్రశాంతంగా నిద్రపోవచ్చని గొప్పగా ప్రకటించా రు. నేడు నిత్యం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాష్టికాలను చూస్తే ఏ మహిళ ప్రశాంతంగా నిద్రపోతోందో చెప్పాలి. తెలుగు దేశంకు చెందిన నాయకులు, కార్యకర్తలే కీచకులుగా మారి మహిళలను వేధిస్తున్నంటే హెూంమంత్రిగా ఉండి కూడా అనిత స్పందించడం లేదు. మాజీ సీఎం వైయస్ జగన్‌ను దూషించ డానికే ఆమె పరిమితమయ్యారు. ప్రతిచోటా పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోం ది. మహిళల మానప్రాణాలను కాపాడేందుకు ఎటువంటి చర్యలు లేవు. డీజీపీ నుంచి కాని స్టేబుల్ వరకు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికే పరిమితమయ్యారు. దీనివల్ల తప్పుడు పనులు చేసే వారిలో ఎటువంటి భయం కనిపించడం లేదు. అందువల్లే ఈ రాష్ట్రంలో రోజుకు డెబ్బై నుంచి ఎనబై సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

ఈ సంఘటలకు సమాధానం చెప్పండి:

ఎవరైనా మహిళలపై చేయి వేస్తే, అదే వారికి చివరి రోజు అంటూ సీఎం చంద్రబాబు, మహిళల జోలికి వస్తే తాట తీస్తాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో హెచ్చరించారు. అయితే వారి మాటలు ఎక్కడైనా కార్యరూపంలోకి వచ్చాయా అంటే ఒక్కటీ కనిపించడం లేదు. రాప్తాడు నియోజకవర్గంలో పద్నాలుగేళ్ళ దళిత బాలికపై పద్నాలుగు మంది టీడీపీ కార్యకర్తలు ఆరు నెలలుగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నా పోలీసులు కనీసం వారిపై కేసు కూడా నమోదు చేయలేదు. చివరికి వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో దీనిపై ఆందోళలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. రెండు నెలల కిందట రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్ధినిపై టీడీపీకి చెదిన నాయకుడి బంధువు దీపక్ అనే వ్యక్తి చేసిన వేధింపులకు తాళలేక సదరు విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ కుటుంబానికి నేటికీ ప్రభుత్వం న్యాయం చేయలేదు. అలాగే తిరువూరులో టీడీపీ నాయకుడు రమేష్ అనే వ్యక్తి ఒక గిరిజన మహిళను లోబరుచుకునేందుకు ప్రయత్నించిన ఆడియో కూడా వెలుగుచూసినా, అతడిపై ఎటువంటి చర్య లేదు. గుంటూరు జిల్లా తెనాలిలో ఒక దళిత యువతిని టీడీపీ రౌడీషీటర్ నవీన్ దారుణంగా కొట్టడంతో బ్రెయిన్ డెడ్ అయి చనిపోయింది. సీఎం నివాసం ఉంటున్న జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటన చంద్రబాబు కనీసం స్పందించలేదు. తిరుపతిలో లక్ష్మి అనే బాధితురాలిని జనసేన నాయకుడు కిరణ్‌రాయల్ ఎలా వేధింపులకు గురి చేశాడో మీడియా ద్వారా ప్రజలంతా చూశారు. దీనిపైనా ఎటువంటి చర్యలు లేవు. ఇక టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం తన దగ్గర పనిచేసే మహిళను లైంగికంగా వేధిస్తే, ఆమె హైదరాబాద్‌కు వెళ్ళి ప్రెస్‌మీట్ పెట్టి ఈ దారుణాన్ని వెల్లడించినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస్ వేధింపుల వల్ల ఒక మహిళా వీఆర్ఓ ఆత్మహత్యాయత్నం చేసింది. కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే అనుచరులు మహిళా ఫీల్డ్ అసిస్టెంట్‌ను ముడుపులు ఇవ్వాలి, లేదా తమ కామవాంఛలు తీర్చాలంటూ వేధింపులకు గురి చేయడంతో ఆమె ఆత్మహత్యాయత్నం చేశారు. దీనిపై ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దళిత సంఘాలు ఆదోళనలు చేశాయి. కర్నూలు జిల్లా ముచ్చిమర్రిలో ఒక తొమ్మిదేళ్ళ బాలికను గ్యాంగ్ రేప్ చేసి, ముక్కలుగా చేసి విసిరేశారు. ఆ బాలిక మృతదేహం నేటికీ లభించలేదు. హెూంమంత్రి నివాసం ఉంటున్న విశాఖపట్నంలో ప్రేమోన్మోది నీరబ్ శర్మ ఒక యువతిపై హత్యాయత్నం చేశాడు. ఇతడి వల్ల తనకు హాని ఉందని యువతి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కూడా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల సదరు దుండగుడు ఆమెపై హత్యాయత్నం చేశాడు. ఈ ఘటనలన్నీ ఈ ప్రభుత్వ వైఫల్యాలను చాటుతున్నాయి. ఈ సమావేశం లో జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, కార్పొరేటర్ శశికళ , రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మళ్ళ దేవి విశాలాక్షి, కార్యదర్శి కొర్ల శిరీష, సంయుక్త కార్యదర్శి బుర్ర విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి వర్మ, పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు బయ్యావరపు రాధ, వరలక్ష్మి, మజ్జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# మాజీ సీఎం వైయస్ జగన్ పర్యటనలో భద్రత పెంచాలి

**వైయస్ఆర్‌సీపీ తిరుపతి ఇన్‌చార్జ్ భూమన అభినయ్‌రెడ్డి డిమాండ్**

**తిరుపతి: పెన్ పవర్ జులై 30** వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో భద్రత పెంచాలని వైయస్ఆర్‌సీపీ తిరుపతి ఇన్‌చార్జ్ భూమన అభినయ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుపతిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నూకతోటి రాజేష్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ...%-%మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనల్లో భద్రతా వైఫల్యం కనిపిస్తోంది. రేపు నెల్లూరు జిల్లాలో మా నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు భద్రత తగ్గించడంపై అనుమానాలు ఉన్నాయి. దేశంలో ఏడాదికే ఇంత పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత కూడగట్టుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లింది. చిత్తూరు జిల్లాలో బంగారుపాళ్యం పర్యటనలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రేపు నెల్లూరు జిల్లా లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు భద్రత పెంచాలి%-% అని భూమన అభినవ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# వైయస్ జగన్‌ను కలిసిన గుత్తా లక్ష్మీ నారాయణ

**పల్నాడు డీఎస్పీ కులం పేరుతో దూషించడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లక్ష్మీనారాయణ**

**అండగా ఉంటానని ధైర్యం చెప్పిన పార్టీ అధినేత**

**తాడేపల్లి: పెన్ పవర్ జులై 30** పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం పెదనెమలిపురికి చెందిన వైయస్ఆర్‌సీపీ అభిమాని గుత్తా లక్ష్మీనారాయణ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. గ్రామంలో తొలి నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానిగా కొనసాగుతుండడాన్ని జీర్ణించుకోలేక పోతున్న పెదనెమలిపురి టీడీపీ నాయకులు, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తనను తీవ్రంగా వేధించడంతో పాటు, ఒకసారి దాడి చేసి చేయి కూడా విరగ్గొట్టారని లక్ష్మీనారాయణ వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి, కమ్మ కులంలో పుట్టి, రెడ్డిలకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారని, దీంతో తీవ్ర మనస్థాపం చెందిన తాను, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించానని చెప్పారు.
దీర్ఘకాల చికిత్స అనంతరం కాస్త కోలుకున్న ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌ను కలిశారు. లక్ష్మీనారాయణ యోగక్షేమాలు విచారించిన వైయస్ జగన్, ఆయనకు ధైర్యం చెప్పారు. ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంఛార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, పార్టీ యువజన విభాగం కార్యదర్శి పి.శివారెడ్డి తదితరులు ఈ సందర్భంగా వైయస్ జగన్‌ను కలిశారు.